బయోచార్‌పై మహిళా రైతులకు అవగాహన

బయోచార్ తయారీపై అవగాహన కల్పిస్తున్న వెంకటేశ్వరావు

అశ్వారావుపేట రూరల్, మే 25: మండలంలోని పండువారి గూడెం గ్రామంలో జీవ వనరుల కేంద్రం వద్ద బయోచార్ తయారీపై గిరిజన మహిళా రైతులకు జీవ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ వెంకటేశ్వరావు ఆదివారం అవగాహన కల్పించారు. పర్యావరణ పరిరక్షణకు బయోచార్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. మొక్కలకు బయోచార్ ఉపయోగిస్తే మేలు కలిగించే సూక్ష్మ జీవుల సంఖ్య, తద్వారా భూసారం పెరుగుతుందని వివరించారు. రసాయన ఎరువుల వినియోగంతో భూమి సారం కోల్పోతుందన్నారు. జీవ ప్రాజెక్ట్ సిబ్బంది పి.శ్రీనివాసరావు, కొర్రి మల్లయ్య, సీతారాములు, జయరాజ్, మహిళా రైతులు కె.పార్వతి, బుల్లెమ్మ, సీత తదితరులు పాల్గొన్నారు.

సింగరేణి కాటాను పరిశీలన చేయాలి

సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అయోధ్య

మాట్లాడుతన్న అయోధ్య

మణుగూరు టౌన్, మే 25: మణుగూరులోని సీపీఐ కార్యాలయంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బి. అయోధ్య మణుగూరు కోల్ ట్రాన్స్‌పోర్టు, లారీ ఓనర్స్ అసోసియేషన్ ప్రతినిధులతో కలిసి లారీ ఓనర్లకు జరుగుతున్న అవకతవకలు, లోడింగ్ విషయాలపై ఆదివారం చర్చించారు. సింగరేణిలో భూములు, ఇళ్లు కోల్పోయిన నిర్వాసితులు, ఇతరులు ఫైనాన్స్ తీసుకొచ్చి లారీలు కొనుక్కొని సింగరేణి ద్వారా బొగ్గు సరఫరా చేస్తూ జీవనం సాగిస్తున్నారని, సింగరేణి బొగ్గు లోడింగ్ సరిగా లేకపోవడం మూలంగా లారీ ఓనర్లు ఫైనాన్స్ కట్టలేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. మణుగూరులో కాటా లారీ బొగ్గు లోడింగ్ చేసి సీల్ వేసి లేబుల్ ప్రకారం కంపెనీకి బొగ్గు పంపిస్తే అక్కడ అన్‌లోడ్ చేసే దగ్గర కాటా వేస్తే తేడా వస్తుందని, సుమారు 4,5 వేలు నష్టం వస్తుందని, సంబంధిత అధికారులు దృష్టి సారించాలని కోరారు. కార్యక్రమంలో సరెడ్డి పుల్లారెడ్డి, దుగ్గ్యాల సుధాకర్, చందర్రావు, వీకేఎం ప రసాద్, మురళి, లారీ ఓనర్స్ అసోసియేషన్ సత్యనారాయణ, సురేందర్‌రెడ్డి, గోవింద్, మిడిదొడ్ల నాగేశ్వరరావు, వెంకన్న బాబు పాల్గొన్నారు.

ముగిసిన వాడ బలిజ సేవా సంఘం సంబురాలు

పడవపై నిర్వహించిన వేడుకల్లో వాడ బలిజ సేవా సంఘం నాయకులు

పర్ణశాల, మే 25: వాడ బలిజ సేవా సంఘం 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా జరుగుతున్న వేడుకలు ఆదివారంతో ముగిశాయి. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు తోట ప్రశాంత్ జెండా ఎగురవేశారు. వెంబడి అర్జున్‌రావు, యర్రాపుల ప్రేమ్, గౌరవరపు సాంబశివరావు, బొల్లే రాంబాబు, ఎనగంటి రమేష్, ఎనగంటి మోహన్‌రావు, ఎనగంటి లక్ష్మణ్, బట్టి కృష్ణార్జున్‌రావు, ఎనగంటి బోడయ్య, బట్టి వెంకటేష్, శ్రీను, కన్నయ్య, సురేష్, నాగేశ్వరరావు, పసుపులేటి వెంకటేశ్వర్లు, ఎనగంటి శ్రీను, రాము, పసుపులేటి నరసింహారావు పాల్గొన్నారు.

ఘనంగా తాళ్లూరి పంచాక్షరయ్య జన్మదినం

తాళ్లూరి పంచాక్షరయ్య జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్న కుటుంబసభ్యులు

బూర్గంపహాడ్, మే 25: తాళ్లూరి చారిటబుల్ ట్రస్టు అధ్యక్షుడు తాళ్లూరి పంచాక్షరయ్య జన్మదిన వేడుకలు మండల పరిధిలోని ఇరవెండి గ్రామంలోని తన నివాసంలో ఆదివారం కుటుంబసభ్యులు, స్నేహితుల సమక్షంలో జరిగాయి. కార్యక్రమంలో ట్రస్టు డైరెక్టర్ వల్లూరిపల్లి వంశీకృష్ణ, బూర్గంపహాడ్ సొసైటీ చైర్మన్ బిక్కసాని శ్రీనివాస్, ఇరవెండి మాజీ సర్పంచ్ కొర్సా లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

రెడ్‌క్రాస్ సొసైటీలో రక్తదాన శిబిరం

రక్తదానం చేస్తున్న మర్మం శంకర్

భద్రాచలం, మే 25: రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో భద్రాచలం ఆటో జేఏసీ అధ్యక్షుడు మర్మం శంకర్, ఆల్ ఆటో యూనియన్ల యజమానులు, డ్రైవర్లు రక్తదానం చేశారు. రక్తదానం తలసేమియా, సికిల్‌సెల్ ఎనిమీయా బాధితులకు ప్రాణదానంగా మారుతుందని, ప్రతిఒక్కరూ రక్తదానం చేసి ప్రాణాలు కాపాడాల్సిన బాధ్యతతో ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సొసైటీ నిర్వాహకులు, సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

‘సైబర్’ వలలో తహసీల్దార్, ఆర్ఐ

ఏసీబీ అధికారులమని చెప్పి బెదిరించిన నేరగాళ్లు నిజమేనని నమ్మి భయపడిన రెవెన్యూ అధికారులు తహసీల్దార్ నుంచి రూ.98వేలు కాజేసిన సైబర్ దొంగలు

టేకులపల్లి, మే 25: సైబర్ నేరగాళ్ల వివిరిన వలకు తహసీల్దార్, ఆర్ఐ చిక్కుకున్నారు. తహసీల్దార్ పెద్ద మొత్తంలో డబ్బు పోగొట్టుకున్నారు. ఈ ఇద్దరు బాధితులు తెలిపిన వివరాలు.. టేకులపల్లి ఆర్ఐ-1గా పనిచేస్తున్న రత్తయ్యకు మంగళవారం మధ్యాహ్నం 96638 60633 నంబర్ నుంచి అపరిచితుడు కాల్ చేసి పేరు, వివరాలు అడిగాడు. ‘‘నేను ఏసీబీ డీఎస్పీని’’ అని చెప్పి భయపెట్టాడు. నిజమేనని రత్తయ్య అనుకున్నారు. ‘‘మీ తహసీల్దార్‌కు ఫోన్ కాన్ఫరెన్స్ కలుపుతాం. ఎస్పీ గారు లైన్‌లో ఉంటారు. ఏసీబీ అధికారులు వచ్చారా.. అని ఎస్పీ గారు అడుగుతారు. వచ్చారని చెప్పు’’ అని ఆ అపరిచితుడు ‘ఆదేశించాడు’. సరేనని ఆర్ఐ బదులిచ్చారు. ఆ వెంటనే అదే అపరిచితుడు తహసీల్దార్ ముత్తయ్యకు ఫోన్ చేసి.. ‘‘ఏసీబీకి మీ ఆర్ఐ దొరికాడు. అతడితోపాటు నీ పేరు కూడా చేరుస్తాం’’ అని బెదిరించాడు. ‘‘నీ పేరు చేర్చకుండా ఉండాలంటే రూ.2లక్షలు ఇవ్వాలి’’ అని డిమాండ్ చేశాడు. తహసీల్దార్ భయపడ్డారు. ఆ అపరిచితుడు ఇచ్చిన సెల్ నంబర్ (74832 47988)కు రూ.50వేలు ఫోన్ పే ద్వారా పంపారు. ఆ వెంటనే, ఆర్ఐ రత్తయ్యకు మరో ఫోన్ కాల్ వచ్చింది. అది ఓ అపరిచితుడి గొంతు. గంభీర స్వరంతో.. ‘‘నేను ఏసీబీ ఎస్పీని మాట్లాడుతున్నాను. కాన్ఫరెన్స్‌లో తహసీల్దార్ ఉన్నాడు. మా ఏసీబీ అధికారులు నీ వద్ద ఉన్నారా..?’’ అని అడిగాడు. ‘‘ఉన్నారు..’’ అని, రత్తయ్య భయం భయంగా చెప్పారు. ఆ తర్వాత కాల్ కట్ అయింది. ఆ వెంటనే, తహసీల్దార్‌కు మొదటిసారి కాల్ చేసిన వ్యక్తే (‘ఏసీబీ డీఎస్పీ’నని చెప్పుకున్న వ్యక్తి) మళ్లీ ఫోన్ చేసి, ‘‘నువ్వు పంపిన డబ్బులు సరిపోలేదు. మిగతా డబ్బు పంపు’’ అని ‘ఆదేశించాడు’. అదే నంబర్‌కు రూ.48వేలను ఫోన్ పే ద్వారా తహసీల్దార్ పంపారు. ఆ తర్వాత ఆయనకు ఎటువంటి ఫోన్ కాల్ రాలేదు. కొద్దిసేపు గడిచాక.. తహసీల్దార్, ఆర్ఐ.. ఫోన్‌లో మాట్లాడుకున్నారు. జరిగినదంతా పరస్పరం చెప్పుకున్నారు. ఏసీబీ అధికారుల పేరుతో తమ ఇద్దరినీ ఆగంతకులు (సైబర్ దొంగలు) మోసగించారని గ్రహించారు. తహసీల్దార్ వెంటనే సైబర్ క్రైమ్ విభాగంలో ఫిర్యాదు చేశారు.

గందరగోళపరిచారు..

తామిద్దరినీ ఆ మోసగాళ్లు గందరగోళపరిచారని తహసీల్దార్ ముత్తయ్య, ఆర్ఐ రత్తయ్య వాపోయారు. వారు ‘నమస్తే’తో మాట్లాడుతూ.. ‘‘మా ఇద్దరికీ.. ఒకరికి తెలియకుండా ఒకరికి ఫోన్ చేసి గందరగోళపరిచారు’’ అని చెప్పారు. ‘‘నేను 12 రోజుల్లో రిటైర్ అవబోతున్నాను. నా సర్వీస్ చివరి దశలో ఇలా మోసపోతానని ఊహించలేదు’’ అని తహసీల్దార్ ముత్తయ్య ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మోసంపై సోమవారం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తామని అన్నారు.

కనుల పండువగా రామయ్యకు నిత్యకల్యాణం

భద్రాచలం, మే 25: భద్రాచలం సీతారామచంద్రస్వామి దేవస్థానంలో ఆదివారం అంతరాలయంలో మూలవరులకు 108 స్వర్ణపుష్పాలతో అర్చనను అర్చకులు జరిపారు. అంతరాలయంలోని ధృవమూర్తులకు ప్రత్యేక అభిషేకం నిర్వహించారు. ఈ అభిషేకంలో పాల్గొన్న భక్తులు మురిసిపోయారు. అర్చకులు తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాతం పలికి ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్యహోమాలు, నిత్యబలిహరణం, నిత్యపూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి నిత్యకల్యాణమూర్తులను ప్రాకార మండపానికి తీసుకువచ్చి శాస్త్రోక్తంగా కల్యాణం నిర్వహించారు. కల్యాణంలో పాల్గొన్న జంటలకు స్వామివారి ప్రసాదాలు, శేషవస్త్రాలు అందజేశారు.

రామయ్య ఆలయానికి వెండి పళ్లెం బహూకరణ

భద్రాచలం, మే 25: భద్రాచలం సీతారామచంద్రస్వామి దేవస్థానానికి దాతలు వెండి పళ్లెం బహూకరించారు. ఏపీలోని భీమవరం గ్రామానికి చెందిన భాస్కర్‌రావు, లక్ష్మి, పద్మావతి దంపతులు స్వామివారికి 460 గ్రాముల రూ.43,700 విలువైన వెండి పళ్లెంను ఆలయ అధికారులకు అందజేశారు. ఆలయ ఈవో రమాదేవితో పాటు ఆలయ అధికారులు, అర్చకులు పాల్గొన్నారు. తొలుత స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

రామయ్యను దర్శించుకున్న ఆర్‌టీఐ కమిషనర్ పీవీ శ్రీనివాస్

స్వామివారిని దర్శించుకున్న ఆర్‌టీఐ కమిషనర్ పీవీ శ్రీనివాస్

భద్రాచలం, మే 25: భద్రాచలం సీతారామచంద్రస్వామి వారిని రాష్ట్ర ఆర్‌టీఐ కమిషనర్ పీవీ శ్రీనివాస్ ఆదివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆయనకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం గర్భగుడిలో పూజలు నిర్వహించగా అర్చకులు వేదాశీర్వచనం, తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆలయంలోని ఉప ఆలయాలు శ్రీఅభయాంజనేయస్వామి, లక్ష్మీతాయారు అమ్మవార్లను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ విశిష్టను వివరించారు. అదేవిధంగా ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ ఈవో రమాదేవి, అర్చకులు, అధికారులు పాల్గొన్నారు.

బాధితురాలి కుటుంబానికి సాయం

అశ్వారావుపేట రూరల్, మే 25: మండలంలోని వినాయకపురం గ్రామంలో ఇటీవల విద్యుదాఘాతంతో వేల్పుల రూప మృతిచెందింది. ఆమె దశ దిన కార్యక్రమానికి క్వింటా బియ్యాన్ని, ఇతర సామగ్రిని మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నాయకుడు తాటి వెంకటేశ్వర్లు ఆదివారం అందించారు.

పి(కా)క్ ఆఫ్ ది డే

అశ్వారావుపేట టౌన్, మే 25: ప్రకృతి అందాలను తిలకించడం.. ప్రకృతి ప్రేమికులకు ఎంతో సంతోషాన్నిస్తుంది. అందులోనూ పక్షుల కిలకిల రావాలు మరింత ఆనందాన్ని కలిగిస్తాయి. అటువంటి వాటిలో మన జాతీయ పక్షి నెమలి (పీకాక్) ఒకటి. దాని అందాలను చూస్తే మైమరిచిపోవాల్సిందే. అటువంటి నెమలి.. కళ్లెదుట కనిపిస్తే..! అశ్వారావుపేట మండలంలోని తిరుమలకుంట, రెడ్డిగూడెం గ్రామాల సమీపంలోగల మేడారం కాలనీలో సమ్మక్క-సారక్క ఆలయం ఉంది. అక్కడ ఇటీవల నెమలి కలియ తిరుగుతూ.. అటుగా వెళుతున్న వారికి కనువిందు చేసింది. ఆ పీకాక్ (నెమలి) పిక్(చిత్రం)ను ‘నమస్తే తెలంగాణ’ తన కెమెరాలో ఇదిగో.. ఇలా బంధించింది..!

వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభం

వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

ములకలపల్లి, మే 25: మండలంలోని తాళ్లపాయ పంచాయతీ రింగిరెడ్డిపల్లి గ్రామంలో స్థానిక గ్యాంగ్ వార్ యూత్ ఆధ్వర్యంలో మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంటును ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఆదివారం లాంఛనంగా ప్రారంభించారు. స్థానిక నాయకులు తాండ్ర ప్రభాకర్, బత్తుల అంజి, కారం సుధీర్‌కుమార్, సున్నం సుధాకర్, పాలకుర్తి సుమిత్, కొడిమే వంశీ తదితరులు పాల్గొన్నారు.

‘మీ సేవా’ సంఘం కమిటీ ఏర్పాటు

పాల్వంచ, మే 25: జిల్లా మీ సేవా నిర్వాహకులు ఆదివారం స్థానిక అనుబోస్ కాలేజీలో సమావేశమయ్యారు. మీ సేవా నిర్వాహకుల సంఘం జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా నరేష్‌కుమార్, ఉపాధ్యక్షులుగా భూక్యా రంజిత్ నాయక్, వెలమ రాజేందర్, జనరల్ సెక్రటరీగా బెల్లంకొండ రామారావు, ట్రెజరర్‌గా మీ సేవా ప్రసాద్, మరికొందరు సభ్యులుగా ఎన్నికయ్యారు. రాష్ట్ర అధ్యక్షుడు బైర శంకర్ తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల కలయిక

1998-1999 బ్యాచ్ విద్యార్థులు

2000-2001 బ్యాచ్ విద్యార్థులు

అశ్వారావుపేట టౌన్, మే 25: అశ్వారావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదోతరగతి 1998-1999, 2000-2001 బ్యాచ్‌ల విద్యార్థులు ఆదివారం స్థానిక కెమిలాయిడ్స్ గెస్ట్‌హౌస్, ఊట్లపల్లిలోని తోట వేదికగా వేర్వేరుగా కలుసుకున్నారు. నాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. మధుర స్మృతులను పంచుకున్నారు. ఆటపాటలతో రోజంతా సందడి చేశారు.

సంక్షిప్తం

నేడు ఐటీడీఏలో గిరిజన దర్బార్

భద్రాచలం, మే 25: భద్రాచలం ఐటీడీఏ కార్యాలయంలో సోమవారం గిరిజన దర్బార్ నిర్వహిస్తున్నట్లు భద్రాచలం ఐటీడీఏ పీవో రాహుల్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ గిరిజన దర్బార్ 10.30 గంటలకు ఐటీడీఏ సమావేశ మందిరంలో జరుగుతుందని, అన్నిశాఖల ఐటీడీఏ యూనిట్ అధికారులు సకాలంలో హాజరుకావాలని తెలిపారు. గిరిజనులు వారి సమస్యలకు సంబంధించి లిఖితపూర్వకంగా ఫిర్యాదులు అందించాలని కోరారు.

కేవోసీ కార్మికులతో సహపంక్తి భోజనం

కార్మికులతో కలిసి భోజనం చేస్తున్న జీఎం

టేకులపల్లి, మే 25: మండలంలోని సింగరేణి కోయగూడెం ఉపరితల గని(కేవోసీ)ని ఇల్లెందు ఏరియా జనరల్ మేనేజర్(జీఎం) ఈసం కృష్ణయ్య ఆదివారం సందర్శించారు. ఓబీ కాంట్రాక్ట్ పనులు నిర్వహిస్తున్న ఎల్ఎస్ఎన్ కంపెనీ కార్మికుల కోసం ఏర్పాటు చేసిన భోజనశాలను తనిఖీ చేశారు. కార్మికులతో కలిసి అక్కడ భోజనం చేశారు. అధికారులతో మాట్లాడారు. కేవోసీ మేనేజర్ పెరక శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

గురుకులాల మూసివేత సరికాదు

మాట్లాడుతున్న అభిమన్యు

టేకులపల్లి, మే 25: విద్యార్థులు లేరనే కారణంతో రాష్ట్రవ్యాప్తంగా 12 గురుకుల జూనియర్ కళాశాలలను మూసివేయాలని ప్రభుత్వం నిర్ణయించడం సరికాదని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బయ్య అభిమన్యు అన్నారు. ఆయన ఆదివారం టేకులపల్లిలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ.. మూసివేయాలనుకున్న వాటిలో భద్రాచలం గురుకుల కళాశాల కూడా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. మూసివేత నిర్ణయాన్ని తక్షణమే వెనక్కు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఆత్మహత్యకు యత్నించిన యువకుడు మృతి

అశ్వారావుపేట, మే 25: ఆత్మహత్యకు యత్నించిన యువకుడు ఆస్పత్రిలో మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాలు... మండలంలోని వినాయకపురం గ్రామ యువకుడు కె.సుమంత్ (22), సత్తుపల్లిలో ప్రయివేట్ ఉద్యోగం చేస్తూ అక్కడే ఉంటున్నాడు. వేతనం చాలకపోవడం, చేసిన అప్పులు భారంగా మారడంతో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నాడు. అతడు ఈ నెల 22న స్వగ్రామం వచ్చాడు. అదే రోజు రాత్రి పురుగుల మందు తాగి ఆత్మహత్యకు యత్నించాడు. కుటుంబ సభ్యులు వెంటనే ప్రాథమిక చికిత్స చేయించి, మెరుగైన వైద్యం కోసం వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో అతడు అక్కడే ఆదివారం మృతి చెందాడు. ఇతడి తండ్రి నాగేశ్వరరావు ఫిర్యాదుతో కేసు నమోదైంది. ఎస్సై యయాతి రాజు దర్యాప్తు చేస్తున్నారు.

కాలువ నిర్మాణంలో నిర్లక్ష్యంపై ఆగ్రహం

కాలువ పనులను పరిశీలిస్తున్న మెచ్చా నాగేశ్వరరావు

దమ్మపేట, మే 25: దమ్మపేటలోని పేరంటాల చెరువు మరుగం కాలువ నిర్మాణ పనులను మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వర రావు ఆదివారం పరిశీలించారు. కాలువ నిర్మాణ విషయంలో కాంట్రాక్టర్లు, అధికారులు ఇష్టానుసారంగా, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం వ్యక్తం చేశారు. కాలువ నిర్మాణ లోప కారణంగా బ్రిడ్జి సహా నిరుపేదల ఇళ్లు కొట్టుకుపోయే ప్రమాదముందని ఆందోళన వ్యక్తం చేశారు. అశ్వారావుపేట ఐబీ డీఈ కృష్ణకు ఫోన్ చేసి ఇదే విషయం చెప్పారు. తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. కాలువ పనులను పరిశీలిస్తానని, లోపాలను నివారిస్తానని డీఈ సమాధానమిచ్చారు.

వీరమ్మ మృతికి సంతాపం

నివాళి అర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మణుగూరు టౌన్, మే 25: మణుగూరు మండలం చిక్కుడుగుంట గ్రామానికి చెందిన పెనుగొండ వీరయ్య సతీమణి వీరమ్మ మృతికి బీఆర్ఎస్ నాయకులు సంతాపం తెలిపారు. వారి స్వగృహానికి వెళ్లిన బీఆర్ఎస్ మణుగూరు మండల అధ్యక్షుడు కుర్రి నాగేశ్వరరావు, మండల కో కన్వీనర్ నూకారపు రమేష్, నాయకులు ఆమె మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వేర్పుల సురేష్, అక్కి నరసింహారావు, బోశెట్టి రవిప్రసాద్, ముద్దంగుల కృష్ణ, ఆవుల నరసింహారావు, మడి స్వరూప, ఉప్పాక సత్యనారాయణ, మడి వీరన్న, బర్ల సురేష్, తురక రాంకోటి, జక్కం రంజిత్, మునిగల నవీన్, గుండారపు మురళి, దరాజు వెంకటేశ్వర్లు, డేగల సంపత్‌కుమార్ నివాళి అర్పించిన వారిలో ఉన్నారు.

తెలంగాణ ఆత్మగౌరవాన్ని దెబ్బ తీసిన సీఎం

బానోత్ పుష్పలత

మణుగూరు టౌన్, మే 25: మిస్‌వరల్డ్ 2025 పోటీల్లో మిస్ ఇంగ్లాండ్ మిల్లా మాగీకి జరిగిన అవమానం ప్రతి తెలంగాణ పౌరులను బాధించిందని, మన రాష్ట్రానికి వచ్చిన అంతర్జాతీయ గుర్తింపును ఇలా చేయడం బాధాకరమని బీఆర్ఎస్ మణుగూరు పట్టణ సోషల్ మీడియా అధ్యక్షురాలు బానోత్ పుష్పలత విమర్శించారు. సీఎం నిర్లక్ష్యం వల్ల ఈ పరిస్థితి వచ్చిందని, ఇది కేవలం ఒక వ్యక్తికి జరిగిన అన్యాయం కాదని, తెలంగాణ గౌరవానికి జరిగిన అవమానమని పేర్కొన్నారు. ప్రభుత్వం బాధ్యతగా వ్యవహరించి ఉంటే ఇలాంటి ఘటన జరిగేది కాదని, మహిళల భద్రత, తెలంగాణ ప్రభుత్వ ఆత్మగౌరవం కాపాడడం ప్రభుత్వ ప్రధాన బాధ్యత అని అన్నారు.

ఆర్‌టీఐ కమిషనర్‌ను స్వాగతించిన కలెక్టర్

ఆర్‌టీఐ కమిషనర్‌ను స్వాగతిస్తున్న కలెక్టర్

కొత్తగూడెం టౌన్, మే 25: ఆర్‌టీఐ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన పీవీ శ్రీనివాసరావు, తొలిసారిగా ఆదివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు వచ్చారు. సింగరేణి గెస్ట్ హౌస్ వద్ద ఆయనకు కలెక్టర్ జితేష్ వి పాటిల్ స్వాగతం పలికారు. మొక్కను అందజేసి అభినందనలు తెలిపారు.

మున్సిపల్ కార్యాలయానికి స్థలాల సర్వే

స్థలాన్ని సర్వే చేస్తున్న అధికారులు

అశ్వారావుపేట టౌన్, మే 25: అశ్వారావుపేట మున్సిపల్ కార్యాలయ ఏర్పాటుకు నూతన కార్యాలయం ఏర్పాటుకు ఎంపీడీవో పాత కార్యాలయంతోపాటు పాత ప్రభుత్వ వైద్యశాల స్థలాన్ని మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారి(టీపీవో) శ్రీనివాసరావు ఆదివారం సర్వే చేయించారు. పాత ఎంపీవడీవో కార్యాలయ స్థలం అనువుగా ఉన్నట్లు గుర్తించారు. ఎమ్మెల్యేతోపాటు ఉన్నతాధికారులకు నివేదిక ఇవ్వనున్నట్లు టీపీవో తెలిపారు.

గుండుబా స్థావరాలపై దాడులు

గుండాల, మే 25: మండల పరిధిలోని కన్నాయిగూడెం గ్రామ పొలిమేరలోని గుడుంబా స్థావరాలపై ఆదివారం సీఐ రవీందర్ ఆధ్వర్యంలో దాడులు నిర్వహించారు. గ్రామ సమీపంలోని అటవీ ప్రాంతంలో సారా తయారి సాగుతుందని పోలీసులకు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు గుండాల సీఐ సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో సుమారు 1200 లీటర్ల ఇప్ప పువ్వు పానకం ధ్వసం చేశారు. మోహన్ గుండాల తండా, మరొవ్యక్తి భుక్యా రాజు నర్సాపురం తండా గ్రామస్తులను తహసీల్దార్ ముందు బైండోవర్ చేస్తామని సీఐ తెలిపారు.

ఉద్యమ నాయకురాలికి సన్మానం

మణుగూరు టౌన్, మే 25: నియోజకవర్గ కేంద్రమైన మణుగూరులోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం తెలంగాణ భవన్‌లో ఉద్యమ నాయకురాలు మునుగోటి ప్రమీల జన్మదినం సందర్భంగా మండల నాయకులు ఆమెను సన్మానించారు. వేర్పుల సురేష్, కుర్రి నాగేశ్వరరావు, అక్కి నరసింహారావు, బోశెట్టి రవి, కుమార్, మడి వీరన్న బాబు, తురక రాంకోటి, పద్దం శ్రీనివాస్, మహేష్, వెంకటేశ్వర్లు, సాంబ పాల్గొన్నారు.

రెండు ఇళ్లల్లో చోరీ

కొత్తగూడెం టౌన్, మే 25: సుజాతనగర్‌లోని బాలాజీ నగర్‌లో రెండు ఇళ్లల్లో శనివారం రాత్రి చోరీ జరిగింది. బంగారం, వెండి, నగదును దొంగలు కాజేశారు. బాధితుల ఫిర్యాదులతో ఎస్సై రమాదేవి కేసులు నమోదు చేశారు. బాధితుల ఇళ్లను పరిశీలించారు. దర్యాప్తు జరుపుతున్నారు.

లక్ష్మీదేవిపల్లిలో దొంగల బెడద

లక్ష్మీదేవిపల్లి, మే 25: లక్ష్మీదేవిపల్లి పంచాయతీలో వరుస చోరీలు.. స్థానికులను బెంబేలెత్తిస్తున్నాయి. పదిహేను రోజుల క్రితం వరుసగా మూడు ఇళ్లల్లో చోరీలు జరిగాయి. ఈ నెల 19న అర్ధరాత్రి ఒక ఇంట్లో దొంగతనం జరిగింది. హ్యాండ్ బ్యాగ్‌లో ఉన్న తులం బంగారం, రూ.10వేలు, రూ.10వేలు విలువైన వెండి ఆభరణాలు చోరీ అయ్యాయి. బాధితురాలి ఫిర్యాదుతో కేసు నమోదైంది. దొంగల బెడద నివారణకు పోలీసులు చర్యలు తీసుకోవాలని ప్రజలు వేడుకుంటున్నారు.

కొండను ఎక్కేశారు..!

కొండపై చిన్నారులు

రామవరం, మే 25: వేసవి శిక్షణా శిబిరంలో భాగంగా రుద్రంపూర్ జయశంకర్ గ్రౌండ్ పక్కను కొండను పిల్లలు ఆదివారం ఎక్కేశారు. వారితో శిక్షకులు మాట్లాడుతూ.. ఉన్నత లక్ష్యాన్ని సాధించాలనే తపన, పర్వతాన్ని ఎక్కాలనే ఆకాంక్ష, జీవితంలో ఎదురయ్యే కష్టాలను సమర్థవంతంగా ఎదుర్కొనగలగమన్న నమ్మకం ఏర్పడేందుకు ఇది ఉపయోగపడుతుందని వివరించారు. ఈ పిల్లలు కొండ పైకి ఎక్కి, అక్కడున్న జాతీయ జెండాకు గౌరవ వందనం చేశారు.

ఇద్దరు మావోయిస్టులు హతం

వీరిపై రూ.10లక్షల చొప్పున రివార్డ్

కొత్తగూడెం ప్రగతి మైదాన్, మే 25: ఛత్తీస్‌గఢ్ దండకారణ్యంలో మావోయిస్టులు, భద్రతా దళాలకు మధ్య జరిగిన ఎదురు కాల్పుల్లో ఇద్దరు మావోయిస్టులు హతమయ్యారు. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపూర్-సుక్మా జిల్లాల సరిహద్దుల్లోని పెసల్‌పాడ్-తుమ్రెల్ అటవీ ప్రాంతాల్లో మావోయిస్టులు ఉన్నారన్న సమాచారంతో డీఆర్‌జీ, ఎస్‌టీఎఫ్, సీఆర్‌పీఎఫ్, కోబ్రా భద్రతాదళాలు ఆ ప్రాంతంలో వెతుకులాట సాగిస్తున్నారు. వారికి మావోయిస్టులు ఎదురుపడి కాల్పులు జరిపారు. జవాన్లు వెంటనే ఎదురు కాల్పులకు దిగారు. మావోయిస్టులు కాల్పులు జరుపుతూనే దట్టమైన అడవిలోకి పారిపోయారు. కాల్పులు ఆగిన తర్వాత ఆ ప్రాంతాన్ని జవాన్లు స్వాధీనంలోకి తీసుకుని గాలింపు చేపట్టారు. కాల్పులు జరిగిన ప్రదేశంలో ఇద్దరు మావోయిస్టుల మృతదేహాలను, ఆయుధాలను, ఇతరత్రా సామగ్రిని స్వాధీనపర్చుకున్నారు. వీరిద్దరూ ఏరియా కమిటీ సభ్యులుగా పోలీసులు గుర్తించారు. ఇందులో ఒకరిని సౌత్ జోనల్ బ్యూరోకు చెందిన డిప్యూటీ కమాండర్ మాద్వి మాండ, మరొకరిని సౌత్ బస్తర్ డివిజన్ కమిటీకి చెందిన ఏసీఎం సందేశ్ అలియాస్ సన్ను అని పోలీసులు గుర్తించారు. వీరిద్దరిపై రూ.5లక్షల చొప్పున రివార్డు ఉన్నదని పోలీస్ అధికారులు వెల్లడించారు.

మునీర్‌కు నివాళి

కొత్తగూడెం సింగరేణి, మే 25: సింగరేణి మాజీ ఉద్యోగి, సీనియర్ జర్నలిస్ట్ మునీర్ మృతిపట్ల సింగరేణి సీఎండీ బలరాం ఒక ప్రకటనలో సంతాపం తెలిపారు. తెలంగాణ ఉద్యమకారుడిగా, సకల జనుల సమ్మెలో సింగరేణి విభాగం కన్వీనర్